క్లుప్తంగా

పింఛన్‌ల పంపిణీ



మంగళగిరి: నగరంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజామునే ప్రారంభమైంది. ఒకటో తేదీ కావడంతో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసేందుకు వలంటీర్లు, సచివాలయ అధికారులు సిబ్బంది తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు పంపిణీ చేశారు. పింఛన్ పంపిణీని అధికారులు పర్యవేక్షించారు. మధ్యాహ్నానికి సుమారు 75 శాతం పంపిణీ చేశారు.

ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

తాడేపల్లిరూరల్: ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుగ్గిరాల తహసీల్దార్ మల్లేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్ 2024లో భాగంగా 1-1-2024 అర్హత తేదీతో కొత్త ఓటర్ల నమోదు కోసం దుగ్గిరాల మండల పరిధిలోని ప్రతి పోలింగ్‌స్టేషన్ వద్ద స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, సంబంధిత పోలీస్ బూత్‌లో బీఎల్‌ఓలు శని, ఆదివారాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, ఓటరు కార్డులో సవరణలు, కొత్తగా ఓటు నమోదు కావలసిన వారి నుంచి క్లెయిములు, అభ్యంతరాలు, సవరణ కోసం (ఫారం 6,7,8) దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

మంగళగిరి: నగరంలోని రత్నాలచెరువు గ్రామికవాడలో శుక్రవారం వృద్ధులకు దుస్తులు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఐకు చెందిన వైభవ్‌రామ్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బందెల దయాకర్, శంకర్ ,బియ్యం శ్రీను, బత్తెన శ్రీనివాసరావు, కలపాల బాలు తదితరులు పాల్గొన్నారు.

రేపు వడ్డేశ్వరంలో రైతు సంఘం జిల్లా ప్లీనం

తాడేపల్లిరూరల్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం జరగనున్న జిల్లా ప్లీనంను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. శుక్రవారం కొలనుకొండలో రైతులతో కలసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకటించిన రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ పంట కాలువలో మురుగు కలవకుండా చర్యలు తీసుకోవాలని, కొండవీటి వాగులో తూటికాడ, గుర్రపు డెక్క తొలగించాలని, చిర్రావూరు గ్రామంలో ఉన్న పశువుల ఆసుపత్రికి పశువైద్యుని నియమించాలని, తాడేపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, అత్తులూరివారిపాలెం వరకు కరకట్ట వెంబడి డ్రైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఉదయం 10 గంటలకు వడ్డేశ్వరంలోని కేబీ భవన్‌లో జరిగే ప్లీనంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, అమ్మిశెట్టి రంగారావు, బి.గోపాలరెడ్డి, కాట్రగడ్డ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



మంగళగిరి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నగరంలోని గణపతినగర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అనూష ప్రారంభించి మాట్లాడుతూ ఎయిడ్స్ రోగులు, సాధారణ ప్రజానీకాన్ని చైతన్యం చేస్తూ ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలనే ఎయిడ్స్ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. 2023 ఎయిడ్స్ దినోత్సవాన్ని లెట్ కమ్యూనిటి లీడ్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ లక్షణాలు కనిపించిన వారు సమీపంలోని ప్రభుత్వాసుపత్రిలోని ఐసీటీసీ సెంటర్‌లో వైద్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిరంగిపురం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందిచే ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి ఫరీనా బేగం మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషిచేయాలని చెప్పారు. ఎయిడ్స్ సోకిన వారిని తక్కువ చేసి చూడవద్దన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటలక్ష్మి, పీహెచ్ఎన్ గాయత్రీదేవి, హెచ్ఎస్ అబ్దుల్ రెహమాన్, హెచ్‌వీ నూర్ ఖాజాబీ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



ప్రజల తలరాతను మార్చిన నవరత్నాలు

ఎనిమిదో వార్డు సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



మంగళగిరిలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మంగళగిరి: రాష్ట్ర ప్రజల తలరాతను మార్చిన మహత్తరమైన నవరత్నాల పథకాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జీవితాలలో వెలుగులు నింపారని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో 8వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం గాలిగోపురం ఎదుటకల వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు కళావేదికలో వై ఏపీ నీడ్స్ జగన్(ఏపీకి జగనే మళ్లీ ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి, మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వార్డు ప్రజలతో సమావేశం నిర్వహించి వార్డులో పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఒకటో తేదీ వస్తే గతంలో పెన్షన్ కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగే వారమని అయినా రోజుల తరబడి తిప్పుకుని ఇచ్చేవారని, అప్పటికి రవాణా ఖర్చులకే సగం సరిపోయేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం ఒకటో తేదీ తెల్లవారుజామునే ఇంటి వద్దనే పెన్షన్ సొమ్ము అందుతుందని, అందుకే మరలా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఎంవీ లక్ష్మీపతిరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గం



తుళ్లూరు మండలం శాఖమూరులో సంక్షేమ పథకాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జి చిరంజీవి, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, మాజీ కౌన్సిలర్ షేక్ బీబీ, పార్టీ నాయకులు గౌస్, సాలి ప్రశాంత్, కురగంటి రాజేష్, మలక్‌బాబు, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

చినకాకానిలో...

నగర పరిధిలోని చినకాకాని రెండవ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించిన నాయకులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఎంవీ లక్ష్మీపతిరావు ఆవిష్కరించి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలు అందుకున్న పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కుర్రా రాజు, మహిళా కన్వీనర్ చిట్టెమ్మ, కాటంరాజు, వెంకయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



తాడేపల్లి బ్రహ్మానందపురంలో మహిళకు పథకాల బ్రోచర్ అందజేస్తున్న నాయకులు

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో అన్ని వర్గాల ప్రజల కష్టాలు గుర్తించి వారికి మేలు జరిగే విధంగా నవరత్నాలు రూపొందించారని, అవి అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి చేరుతున్నాయని వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి అన్నారు. బ్రహ్మానందపురంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత కార్పొరేషన్ ఆర్ఓ మురళితో కలసి బ్రహ్మానందపురం సచివాలయంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఆ సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెండా వందనం చేశారు. అనంతరం బ్రహ్మానందపురం సచివాలయ పరిధిలో ఇంటింటికి తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించి మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, ఎస్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబోతుల దుర్గారావు, బూత్ కన్వీనర్లు శ్యామ్, పద్మజ (పప్పి), వైఎస్సార్‌సీపీ నాయకులు గాలయ్య, కుంచాల శ్రీను, బాలయ్య, కురుబర రమేష్, నజీర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మన్నవ స్వప్న, మండల కన్వీనర్ వంశీకృష్ణ

ప్రాతూరులో.....

మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రాతూరు సచివాలయంలో నిర్వహించారు. ముందుగా సచివాలయంలో టీపీఓ గోపాలరావు, సచివాలయ సెక్రటరి గోపాలరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ రూరల్ పార్టీ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి ఆ సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు ఆవిష్కరించారు. అనంతరం వివేకానందరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు జరుగుతున్న మేలును వివరించి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విభాగం నాయకులు కట్టిక రాఘవరావు, వైఎస్సార్ సీపీ రూరల్ మాజీ పార్టీ అధ్యక్షులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ రెడ్డిబత్తుల సత్యనారాయణరెడ్డి, గుండిమెడ అర్జునరావు, సంకురు మరియబాబు, జేసీఎస్ కన్వీనర్లు రత్నం, సన్ని, నామతోటి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు: అర్హత ఉన్న ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందాయని ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్ అన్నారు. మండల పరిధిలోని



తాడికొండలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి

వరగాని గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. మండల వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లూరి వంశీకృష్ణ, సర్పంచ్ యలమందారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కోటిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ముత్యాల బాలస్వామి, షేక్ సుభాని, ఎంపీడీవో ప్రభాకర రావు, ఈఓపీఆర్డీ రవికుమార్ పాల్గొన్నారు.

తాడికొండ : అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తాడికొండ మండల అధ్యక్షుడు బుర్రా వెంకటేశ్వరరెడ్డి అన్నారు. తాడికొండలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం పార్టీ జెండాను ఎగరేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల జేసీఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

శాఖమూరు గ్రామంలో..

తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామంలో నిర్వహించిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కొప్పుల శేషగిరిరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బండి ప్రసాద్ పాల్గొని సంక్షేమ పథకాలు పోస్టర్‌ను ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగరేశారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన నవరత్నాల హామీలను అమలు చేసిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. దీనివల్ల గొప్ప ప్రజాదరణ వచ్చిందని, మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తుమ్మూరు వరప్రసాద్‌రెడ్డి, ఆరేపల్లి జోజి, బెజ్జం రాంబాబు, జొన్నకూటి రాము పాల్గొన్నారు.

ఈమనిలో....



ఈమనిలో డిస్‌ప్లే బోర్డు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు

దుగ్గిరాల మండలం ఈమని రెండో సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల నోడల్ అధికారి పి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, యార్డ్ చైర్మన్ షేక్ బాజీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చి పేదలకు వివిధ పథకాల ద్వారా జగనన్న అందించిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవరపల్లి వీరయ్య, బీసీ విభాగం అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు నలుకుర్తి ఏసుపాదం, మండల అధ్యక్షులు శృంగారపాటి రత్నం, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ సుభాని, యార్డ్ డైరెక్టర్ జమ్ముల లోకేష్, శాప్ డైరెక్టర్ పిల్లి ధర్మరత్నం, పీహెచ్‌సీ డైరెక్టర్ ఉయ్యూరు మారుతి ప్రసాద్, కన్వీనర్లు చొక్కా కాంతారావు, ఉప్పల ఆనందబాబు, శివశంకర్, పంచాయతీ కార్యదర్శి నవరాణి, వలంటీర్లు పాల్గొన్నారు.

బూటకపు మాటలు నమ్మొద్దు



డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న సురేష్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ

ఫిరంగిపురం: ప్రతిపక్ష నాయకులు చెప్పే బూటకపు మాటలు నమ్మొద్దని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కత్తెర సురేష్ కుమార్ ప్రజలకు సూచించారు. మండలంలోని వేమవరం గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి పలు పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉండటాన్ని తాము వ్యతిరేకిస్తుంటే దానిని టీడీపీ నాయకుడు టి.శ్రావణ్‌కుమార్ తప్పుపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్యసురక్ష వంటివి తీసుకొచ్చి ప్రజలకు ఎంతో మేలు చేశాడన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, సర్పంచ్ మున్నంగి శివకుమారి, ఎం. సుధాకరరెడ్డి, చేవూరి రామమోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, కోటిరెడ్డి, టి.కృష్ణ, శివనాగమల్లేశ్వరి, ప్రకాశరావు, ఈవోపీఆర్డీ నిర్మలాలక్ష్మీకుమారి, కార్యదర్శి జీవీఆర్‌కే మూర్తి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ ట్రాక్‌ల పరిశీలన



స్కేటింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్‌లను పరిశీలిస్తున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే ఆర్కే



బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే ఆర్కే

- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే ఆర్కే కృషి అభినందనీయం
- రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి

మంగళగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా అభివృద్ధి పరచడం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పేర్కొన్నారు. అయోధ్య రామిరెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మిలతో కలసి నగర పరిధిలోని ఆత్మకూరు గుంటూరు ఛానల్ వద్ద తాగునీటి పథకం ఆవరణలో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ ట్రాక్‌లను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు, విజయవాడ కార్పొరేషన్‌లలో లేని విధంగా మంగళగిరిలో అతిపెద్ద స్విమ్మింగ్ ఫూల్, స్కేటింగ్ ట్రాక్‌లు నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం బేతపూడిలో రూ.1.50 కోట్లతో నిర్మించిన బాపూజీ కమ్యూనిటీ హాల్‌ను స్థానిక ఎస్సీ నాయకుల చేతుల మీదుగా ప్రారంభింపచేశారు. అనంతరం బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని, లిడ్‌క్యాప్ డైరెక్టర్ బందారు సాయిబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు గంజి చిరంజీవి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్, తాడేపల్లి పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు ఎండీ ఫిరోజ్, అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, ఈదులమూడి డేవిడ్ రాజు నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, ఈపూరి ఆదామ్, బేతపూడి నరసయ్య, కురగంటి ఆదామ్, మట్టుకొయ్య సుధాకర్, సాలి ప్రశాంత్, కురగంటి రాజేష్, నగర కమిషనర్ నిర్మల్‌కుమార్, ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఎంవీ లక్ష్మీపతి రావు, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి పాటుపడండి

తాడికొండ: కో–ఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి పాటుపడుతూ రైతులకు అవసరమైన సేవలను సత్వరమే అందించాలని వైఎస్సార్‌సీపీ తాడికొండ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి అన్నారు. తాడికొండ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా నూతనంగా ఎంపికైన షేక్ నగీనాను శుక్రవారం ఆయన సత్కరించారు. మహిళలకు ప్రాధాన్యత నిచ్చి తాడికొండలో తొలిసారిగా ముస్లిం మహిళలకు చైర్మన్‌గా అవకాశం కల్పించడం ఇదే తొలిసారి అన్నారు. ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ రైతుల కోసం అవసరమైన అన్ని సేవలు సకాలంలో అందించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు మునగపాటి తీరుపై ఆగ్రహం

మంగళగిరి: ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) యాదవ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలంలో కమ్యూనిటీ హాల్‌తోపాటు కృష్ణుడు ఆలయం కట్టుకునేందుకు యాదవ సామాజికవర్గ నాయకులు ముందుకు రాగా టీడీపీ నాయకుడు మునగపాటి వెంకటేశ్వరరావు అడ్డుకోవడం దుర్మార్గమని యాదవ సామాజిక వర్గ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని ద్వారకానగర్‌లో యాదవ కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలం వద్ద నాయకులు మాట్లాడుతూ ద్వారకానగర్, ఇందిరానగర్‌లలో యాదవ సామాజికవర్గం ప్రజలు అధికంగా వుండడంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కార్పొరేషన్ స్థలం కేటాయించిందన్నారు. అదే స్థలంలో కృష్ణుడి గుడి నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తుండగా టీడీపీ నాయకుడు మునగపాటి వెంకటేశ్వరరావు కోర్టుకెళ్లడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గ నేతలు చిన్ని తిరుపతయ్య, భోగి కోటేశ్వరరావు, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సుబ్బారావు, చింకా మహేష్, తాడిబోయిన సురేష్‌లు పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక క్యాంపులు

తాడేపల్లిరూరల్: పట్టణంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో శని, ఆదివారాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు నగర పాలక సంస్థ డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


చీటింగ్ కేసులో ఆరుగురు అరెస్టు

తాడేపల్లిరూరల్: ఆధార్‌కార్డులో ఫొటోలు మార్చి తన స్థలాన్ని అమ్ముకున్నారంటూ మూడు నెలల కిందట ఓ మహిళ ఫిర్యాదు చేయగా తాడేపల్లి పోలీసులు ఐదుగురు వ్యక్తులతో పాటు సహకరించిన ఒక మహిళను శుక్రవారం అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరుపరిచారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కొండాపూర్‌కు చెందిన గండికోట మంజుల మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని కొలనుకొండలో ప్రమోదిని వెంచర్‌లో 1999లో నాలుగు సెంట్ల భూమిని కొనుగోలు చేసింది. ఈ మధ్యకాలంలో ఆమె స్థలం వివరాలు తెలుసుకునేందుకు మంగళగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లింది. స్థలం వేరే వ్యక్తి పేరుపై ఉండడంతో పరిశీలించగా ఆధార్ కార్డులో వేరే మహిళ ఫొటో ఉండడంతో నివ్వెరపోయింది.

దీంతో ఆమె 21-09-2023న తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మొదట కొనుగోలు చేసిన వ్యక్తులను సంప్రదించగా కొలనుకొండకు చెందిన మధ్యవర్తులు కాట్రగడ్డ శ్రీనివాసరావు (పాతశ్రీను), శంకరరావులు ఈ స్థలాన్ని అమ్మారని తెలియజేశారు. వెంటనే వారిని విచారించగా ఖమ్మంకు చెందిన గండికోట మంజుల, ఆమె మరుదులైన సతీష్, రమేష్‌ల ద్వారా ఈ స్థలాన్ని అమ్మామని తెలియజేశారు. వారిని కూడా అదుపులోకి తీసుకోగా పాత శ్రీను నూతక్కికి చెందిన సుధారాణి అనే మహిళను తీసుకువచ్చి మంజుల ఆధార్ కార్డులో సుధారాణి ఫొటో ఏర్పాటు చేసి సుధారాణిని మంజులగా ఆధారాలు చూపిస్తూ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ అర్జున్ సహాయంతో 4 సెంట్ల స్థలాన్ని రూ.25 లక్షలకు అమ్మారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి వారిని కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

అటవీశాఖ ఉద్యోగులకు వరం సంజీవని

- అటవీ సంరక్షణ అధికారి వై మధుసూదనరెడ్డి
- సంజీవని పుస్తకం ఆవిష్కరణ



సంజీవని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అటవీ సంరక్షణ అధికారి వై మధుసూదనరెడ్డి

మంగళగిరి: అటవీశాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం నూతనంగా సంజీవని పథకాన్ని అమలుచేస్తుందని, ఇది ఉద్యోగుల పాలిట వరమని ముఖ్య అటవీ సంరక్షణ అధికారి వై మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనంలోని అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సంజీవని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి, రక్షణకు, సామాజిక ఆహార భద్రత కోసం రూపొందించిన సంజీవని చరిత్రలో నూతన అధ్యాయంగా నిలిచిపోతుందన్నారు. ఈ పథకం ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతోపాటు ఉద్యోగుల కుటుంబాల అభ్యున్నతికి ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ ఉన్నతాధికారులు ఏకె నాయక్, బీకే సింగ్, ఏకె ఝా, ఆర్కే సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.